# రాత్రి పిలుపు...?



**పమ్మి వీరభద్రరావు**

నేనావూరు హాస్టల్ ఇనస్పెక్షన్‌కి వెళ్ళాను.

ఆ వూరికి వెళ్ళటం నాకిదే మొదటిసారి. అక్కడున్న ఒక మంచి హోటల్లో ముందుగానే రూం రిజర్వుచేసుకుని వెళ్ళాను. ఫస్టుఫారం మొదలు వృత్తి విద్యల వరకు చదువుకునే ఆర్ధిక స్తోమత లేని ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఆ హాస్టల్ నడుపుతోంది. అందులో వివిధ రకాలైన చదువులు చదువుకునే నూటిరవై మంది ఆడపిల్లలున్నారు. వాళ్ళకి కావల్సిన వసతి, భోజనం ఉచితంగా హాస్టల్లోనే ఏర్పాటు చేస్తారు. దీనికోసం ప్రభుత్వం ఏటా కొన్ని వేల రూపాయలు ఖర్చు పెడుతోంది.

ప్రభుత్వం తరఫున డబ్బు ఖర్చు పెట్టడానికి కొన్ని రూల్సుంటాయి. ఆ రూల్సు పాటిస్తున్నారా లేదా? ఖర్చు పెడుతున్న డబ్బు ప్రభుత్వలక్ష్యం నెరవేరేందుకు ఉపయోగ పడుతోందా? అని తనిఖీచేసి ప్రభుత్వానికి రిపోర్టు పంపడమే నా ఉద్యోగం.

అలా ఒకళ్ళమీద తనిఖీచేసే ఉద్యోగమే చెయ్యాలని నేనెప్పుడూ అనుకోలేదు. ఎం.ఏ చదువుతూ సరదాకోసం అప్లై చేయడం రెండో సంవత్సరం చదువుతూ ఇంటర్వ్యూకి వెళ్ళడం, ఎం.ఎ. అయిన నాల్గు నెలల తర్వాత ఉద్యోగం రావడం యాదృచ్ఛికంగా జరిగి పోయాయి. ఒక్కోసారి మాత్రం నా ఉద్యోగం మీద నాకే కోపమొస్తుంది. ఇలాంటి ఉద్యోగంలో ఎందుకు చేరానా అని అనుకున్న క్షణాలుకూడా వున్నాయ్.

నాది పోలీసు ఉద్యోగంలాంటిది. నేరాలు జరిగితేనే నేరస్తులుంటారు. నేరస్తులుంటేనే పోలీసుకి చేతినిండా పని-

నాపనీ అంతే! ఎవరు తప్పులు చేసారో, ఎవరు గవర్నమెంటు సొమ్ము వృధా చేసారో, ఎవరు రూల్సు నతిక్రమించారో-ఎక్సరే కళ్ళతో చూసి పట్టుకోవడమే నా

వృత్తి. నా ఉద్యోగ నిర్వహణలో నాకు కొన్ని ఇబ్బందులున్నాయ్...

ప్రభుత్వాన్ని మోసం చేసి అక్రమంగా సంపాదించాలని కొంత మంది, అశ్రద్ధవల్ల కొంతమంది, రూల్సంటే గౌరవం లేక కొంత మందీ, ఏవో ఆర్థిక సంబంధమైన తప్పులు చేస్తూనేవుంటారు. నేను ఇనస్పెక్షన్‌చేసినచోట అలాంటి తప్పులు ఎక్కువగా జరిగి వాటి న్నేను పట్టుకోగలిగి, మంచి రిపోర్టు రాయ గలిగితే అది నా గొప్ప. ఉద్యోగం సరిగ్గా చేశానన్న సంతృప్తి.

కాని అది అవతలి వాళ్ళకి ప్రాణ సంక టం. ఆ తర్వాత ప్రభుత్వానికి సంజాయి షీలు చెప్పకోవడం, డబ్బు తిరిగి కట్టడం, శిక్ష అనుభవించటం- వాళ్ళకి యాతన.

ఏవైనా మంచి పాయింట్స్ దొరికినప్పుడు వాటిని ఆ రిపోర్ట్‌లో చేర్చ వద్దని మొదట బతిమాల్తారు, తర్వాత బెదిరిస్తారు తర్వాత ఆశ చూపుతారు- చివర్న ముఖం ముడుచుకుని సహాయ నిరాకరణోద్యమం మొదలెడ్తారు. వాళ్ళ అవస్థకు జాలికలుగుతుంది. నా వృత్తి మీద కోపం వస్తుంది. కాని ఉద్యోగ నిర్వ హణలో తప్పు చేస్తున్నామన్న బాధ ఎక్కడో అంతరాంతరాల్లో కలుక్కుమంటుంది. మనసు మొద్దుబారి పోతుంది. అలాంటప్పుడు నా ఉద్యోగంమీద నాకే గౌరవం కల్గుతుంది. గత మూడేళ్ళల్లోను నా వృత్తికి నేనెప్పుడూ ద్రోహం చేయ్యలేదు. అందుకు నేను గర్వ పడతాను.

* * *

నేనక్కడకు వెళ్ళిన మర్నాడే మాలతి నాకు పరిచయమైంది. పద్ధెనిమిదేళ్ళ వయ స్సుకు తగ్గ ఒళ్ళు, పొడవు ఉండి నల్లగా వుంటుందామె- ఆ నలుపులో ఏదో వింత ఆకర్షణ వుంది. చలాకీగా, న వ్వు తూ కవ్విస్తూ మాట్లాడ్డం ఆమెకున్న క్వాలిఫి కేషన్. ఆమె కూడా అదే హాస్టల్లోవుండి ఏదో కోర్సు చదువు కుంటోంది. ఎవరో దూరపు బంధువులు తప్ప 'నా' అనే వాళ్ళెవరూ లేరామెకు.

నాకు కావల్సిన ఎకౌంట్ పుస్తకాలు, రశీదులు, రికార్డులు వెంట వెంటనే అందించ డానికి మాలతిని వార్డెన్ నియమించింది. యాభైఏళ్ళ వయస్సుండే ఆ వార్డెన్ పేరు మాణిక్యం. లావుగా గంభీరంగా, ఎప్పుడూ ఏవర్నో ఒకర్ని కేకలేస్తూ, విసుక్కుటూ, చిరాకు పడుతూ ఉండే ఆమెను చూస్తే లంకకు కాపలా కాసిన తా ట కి గుర్తు కొస్తుంది. ఆవిడ పేరు చెప్తే హాస్టల్లో వుండే అమ్మాయిలు, అక్కడ పనిచేసేవాళ్ళు గట గట వణికి పోతారు. అక్కడ వాళ్ళందరూ ఆమెను ''ఆడపులి'' అని పిలుస్తారని మాలతి చెప్పింది నాకు.

అయినా నూటిరవై మందిని అందులోనూ వయస్సులోవున్న ఆడపిల్లల్ని క్రమశిక్ష ణలో వుంచడం తేలికైన పనికాదు. ఆవిడ మాత్రం ''స్ట్రిక్ట్'' గా వుండక పోతే వాళ్ళంతా ఆమెనో ఆట ఆడిస్తారనిపించింది.

నా ఇనస్పెక్షన్ వారం రోజుల్లో పూర్తి కావాలి. రోజూ చీకటి పడేదాకా కూర్చుని చేస్తేగాని తెమలడంలేదు. మాలతి నాతోబాటు కూర్చుని సాయం చేస్తోంది.

అనుకున్న దాని కంటే కాస్త ముందు గానే నా పని పూర్తయిపోయింది. మంచి పాయింట్స్ కొన్ని దొరికాయి నాకు. చక్కటి రిపోర్ట్ తయారు చెయ్యగలననిపించింది. సంతృప్తి కలిగింది.

తెల్లారితే రిపోర్టు ఫైనలైజ్ చేసేసి నేను

హెడ్‌క్వార్టర్సుకి వెళ్ళిపోవచ్చు. మాలతి నాకు చేసిన సహాయానికి కృతజ్ఞత చూపా లనిపించింది. "ఈ రోజు మనిద్దరం ఫస్టుషో సినిమా చూసి మా హోటల్లో కల్సి భోంచేద్దాం మీ వార్డెన్ పర్మిషన్ తీసుకునిరా" అని చెప్పాను.

ఆమె చాలా ఆనంద పడింది.

వార్డెన్ పర్మిషన్ తీసుకుని, నీట్ గా తయారయ్యి వచ్చింది. ఓ పాత హిందీ సినిమాకెళ్ళాం. సినిమా జరుగుతున్నంత సేపు నా చేతిని తన చేత్తో పట్టుకుని, ఆమె తల నాభుజంమీద వాల్చి కూర్చుంది మాలతి. నేను వారించలేదు. నాతో చనువుగా ఉండే ఆడపిల్లలు చాలామంది వున్నారు. వాళ్ళందరి చనువుని అపార్థం చేసుకునేంత మూర్ఖుణ్ణికాను.

సినిమా అయిపోయాక హోటల్లో కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేసాం.

బైటికి వస్తూ "ఒక్కదానివి వెళ్ళగలవా? నేనొచ్చి హాస్టల్లో దిగబెట్టనా?" అనడిగాను.

"తొందరేముంది-కాస్సేపు మీతో కబుర్లు చెప్తూ మీరూంలో కూర్చుంటాను" అంది.

సరేనన్నాను.

రూంలో ఓ అరగంటసేపు కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నాం. మాలతికి చక్కగా మాట్లాడే నేర్పుంది. అవతల వ్యక్తిని ఇట్టే ఆకర్షించగల చాతుర్యంవుంది. మరో అరగంట తర్వాత;

మాలతి కోర్కెను కాదనలేక పోయాను. పెళ్ళికాని బ్రహ్మచారిని. బజారు స్త్రీల వెంట


రేపు గురించి ఈ రోజే ఆలోచించండి

# చదవండి

## '1977 లో మీ భవిష్యత్తు తెలుసుకోండి'

అశ్వని మొదలు రేవతి దాకా గల 27 నక్షత్రాలకూ విడివిడిగా ప్రతి నక్షత్రానికి 1977 లో భవిష్యత్తు ఎలా వుంటుందో విపులంగా వ్రాయబడిన విశేష గ్రంథం

1. కుజదోషమంటే ఏమిటో యీ పుస్తకంలో వివరించబడింది
2. వధూవరుల జాతకాలను పరిశీలించి. గుణాలను లెక్కగట్టే పద్ధతి విశదంగా వ్రాయబడింది.
3. తెలుగు చాంద్రమాన సంవత్సరాలకు సరియైన ఇంగ్లీషు సంవత్సరాలు తెలుపబడ్డాయి.
4. ఆంధ్రదేశంలోని అన్ని తాలూకా పట్టణాలకూ సరియైన అక్షాంశ రేఖాంశలు యివ్వబడ్డాయి.

ప్రతులకు, ఏజన్సీ వివరాలకు :

**ఆస్ట్రాలాజికల్ రీసర్చి సెంటర్**

6-3-596/49, వెంకటరమణా కాలనీ, హైదరాబాదు-4.

భారతీయ భాషలలో ప్రప్రథమంగా వంగ భాషలోనే నవలా రచన ఆరంభ మైంది. 1823లో ప్రమదనాథశర్మ "నవబాబు విలాస్" అనే పుస్తకం రాశాడు. ఇదే బెంగాలీలో ప్రథమ నవల. బంకింబాబు "దుర్గేశనందిని" ప్రథమ నవలని మరికొందరి అభి ప్రాయం.

నేనెప్పుడూ పోలేదు, కాని ఆడది నాకు క్రొత్త కాదు. వయస్సులో వున్న ఆడపిల్ల కోరి వస్తే సుఖించలేనంత గుండె నిబ్బరం, కఠినత్వం నాలో లేవు.

చదువుకోవడం, అస్తమానం ఏదో కారణం వల్ల వార్డెన్ చేత తిట్లుతినడం తప్ప మరే సుఖమూ తెలియని ఆడపిల్ల మాలతి.

ఆమె కోర్కెతో నన్ను మిన్నాగుమల్లె చుట్టుకు పోతూంటేవద్దని దూరంగా విసిరే సంతటి క్రూరత్వం నాలోలేదు. గదిలో ఇలాంటి పాపాలెన్నో చూశానన్నట్టు ట్యూబ్ లైట్ కాంతిగా నవ్వుతోంది. ఒకరికి సేవ చేయడమే తన జీవితాశయం లాగా ఫేన్ గబగబా తిరుగుతోంది.

మాలతి తలలో మల్లెలు నన్ను మత్తులో ముంచేస్తున్నాయి ... నా మెడ చుట్టూ ఆమె చేతులు మరీ బిగుసుకుంటున్నాయి. తనని తాను పంచియిస్తున్న ఆమె గుండెల్లో నా స్థానం ఎక్కడుందో వెతుక్కోడానికి ప్రయత్నిస్తున్నాను.

ఉబికి వస్తున్న రక్తంవల్ల మా ఇద్దరి మొహాలు ఎర్రగా వున్నాయ్. ఆకాశమంత సుఖానికి అంతెక్కడుందో తెలుసుకుందామన్న ప్రయత్నం మాఇద్దరిదీ- ప్రకృతి చేతిలో నేను ఓడిపోవడానికి సిద్ధంగా వున్నాను.

"మూడు వేల రూపాయల విషయం రిపోర్టులో రాయకుండా ఉండకూడదూ"...

నాకు మరింత దగ్గరవుతూ అంది మాలతి.

చటుక్కున బెడ్ మీంచి లేచాను- నన్నెవరో, మనోహర దృశ్యం చూపిస్తామని నమ్మించి పర్వత శిఖరంమీదకి తీసికెళ్ళి పక్కనున్న లోయలోకి తోసేస్తున్నట్టనిపించింది

'మాణిక్యం! ఎంత పని చేసావ్...? సీ స్వార్థంకోసం దిక్కూ మొక్కూలేని ఈ అమ్మాయిని బలి పెడుతున్నావా?- స్కౌండ్రల్'' మనస్సులోనే అనుకున్నాను. ప్రకృతిని జయించానన్న గర్వం నాలో కలిగింది. నామొహంలో మారుతున్న రంగులు చూసి భయపడింది మాలతి.

లేచి నిలబడింది.

"ఈరాత్రి నాతో వుండి ఆ విషయం అడగమని మీ వార్డెన్ చెప్పింది కదూ-" ఆమె కళ్ళలోకి తీవ్రంగా చూస్తూ అడిగాను.

"లేదు ఆవిడ పంపలేదు...నేనే వచ్చాను నేనే అడిగాను..." మొహం పక్కకి తిప్పుకుంటూ అంది.

నా రెండు చేతుల్లోకి ఆమె మొహాన్ని తీసుకుని మళ్ళీ మళ్ళీ రెట్టించి అడిగాను.

"లేదు...లేదు...లేదు..." అదే సమాధానం. చెంప ఛెళ్ళుమనిపించాను.

"ఆమే పంపింది. ఎలాగైనా మీకు నచ్చజెప్పి, మూడువేల రూపాయల విషయం రిపోర్టులో చేర్చకుండా చూడమంది. అలా చెయ్యలేకపోతే 'నీ సంగతి చూస్తాను..' అని బెదిరించింది" ఎక్కిళ్ళ మధ్య చెప్పింది.

ఓ పావుగంట తర్వాత హోటల్ నైటీకి



(ప్రభాతం ...

తీసికెళ్ళి రిక్షా ఎక్కించి వచ్చాను.

పుస్తకం తెరచి గదిలో కూర్చున్నాననన్న మాటేగాని జరిగిన సంఘటన గురించి ఆలోచించలేకుండా ఉండలేక పోయాను.

* * *

మాణిక్యం ఆహాస్టల్ వార్డెన్‌గా పదిహేను నెలల క్రితం ట్రాన్స్ఫరై వచ్చింది. అప్పట్నుంచి రూల్సులో లేని, తనకురాని ఓ అలవెన్సు సృష్టించి నెలకు రెండు వందల రూపాయల చొప్పున ప్రభుత్వం నుంచి తీసుకుంటోంది. ఆ విషయం ఎవరూ కనుక్కోలేక పోయారు.

ఆ రకంగా ఆమెవల్ల ప్రభుత్వానికి మూడువేల రూపాయల నష్టం కలిగింది. నేనక్కడకు వెళ్ళిన నాల్గో రోజున నాకా పాయింట్ దొరికింది. అప్పట్నుంచి ఆమె నాచుట్టూ తిరగడం ప్రారంభించింది. ఆవిషయం రిపోర్ట్‌లో రాయొద్దని నన్ను బతిమాలింది. ఆశ చూపింది. ఎన్నో విధాల ప్రయత్నించింది.

నేను కుదరదన్నాను.

నా ఎదురుగా కూర్చుని కళ్ళనీళ్ళెట్టుకుంది.

నాకు జాలేసింది.

మూడువేల రూపాయలు వెంటనే గవర్నమెంటుకి కట్టేసి రశీదు చూపిస్తే - ఆ విషయం రిపోర్ట్‌లో రాయనని అలా చెయ్యడం వల్ల ప్రభుత్వం తన మీద ఏ చర్యా తీసుకోదని చెప్పాను.

నా మాటలు ఆమెకు సంతృప్తి నివ్వలేదు

ఆమె వెంటనే అంత డబ్బు కట్టలేదట. ఆమె ఆర్థిక పరిస్థితి బాగుండలేదట. ఏవేవో చెప్పింది. నేను మాత్రం ఆ విషయం విడిచిపెట్టనని రిపోర్ట్‌లో రాస్తానని ఖచ్చితంగా, నిష్కర్షగా చెప్పాను.

తన ప్రయత్నాలు ఫలించక పోయేసరికి 'మాలతి' ని నాకు ఎర పెట్టింది.

థాంక్ గాడ్ ... త్వరగా మేలుకున్నాను. ఆమె పన్నాగం అర్థం చేసుకున్నాను.

మాలతితో సుఖిస్తే ... జీవితాంతం గిల్టీ కాన్షస్‌నెస్‌తో బాధ పడేవాణ్ని.

మర్నాడు ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్ ఫైనలైజ్ చేసాను.

నేను హాస్టల్ నుంచి బైల్దేరి వచ్చేస్తుంటే వార్డెన్ చాలా ముభావంగా మాట్లాడింది.

మాలతితో "నీ మీద నాకు కోపం లేదు. జాలి మాత్రం వుంది" అని మనస్ఫూర్తిగా చెబ్దామనుకున్నాను.

కాని ఆమె నాక్కనబడలేదు.

హైదరాబాద్ వెళ్ళే బస్సులో కూర్చున్నాను-బస్ బైల్దేరింది. ఆ పట్టణాన్ని ఆఖరిసారిగా చూస్తూ అనుకున్నాను.

"ఎంత పొరపాటు జరిగిపోయేది. ఆ ఒక్క రాత్రి ఖరీదు మూడువేలు... అదీ ప్రభుత్వం డబ్బుతో..." బ్రీఫ్ కేస్ తెరిచి ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్‌ను చేత్తో తడిమి చూసుకున్నాను.

గుండెలో ఓమూల సంతృప్తి కలిగింది ●

1900 సంవత్సరంలో మన దేశంలో 200 మిలియన్ల జనాభా వుంది. ఇది 2000 సంవత్సరం నాటికి 1000 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. అనగా – వంద సంవత్సరాలలో సుమారు అయిదు రెట్లు జనాభా పెరుగుతుంది.